# హెచ్ఐవి సోకిన లేదా ప్రభావితమైన వ్యక్తి పట్ల వివక్ష చూపించడం పూర్తిగా తప్పు

- ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం
- ఒకచోట చేరి కలిసి మాట్లాడుకోవడం
- కలిసి పనిచేయడం
- కలిసి చదువుకోవడం

వల్ల హెచ్ఐవి వ్యాపించదు

అందుకే,

## హెచ్ఐవి సోకిందన్న

కారణంతో వివక్ష ఇకపై చెల్లదు

## ఇకపై చెల్లదు

మీకు హెచ్ఐవి సోకిందన్న కారణంతో ఎవరైనా వివక్ష చూపితే, మీరు మీ కార్యాలయం, ఆసుపత్రి, పాఠశాల లేదా కళాశాల యొక్క గ్రీవెన్స్ అధికారి లేదా మీ రాష్ట్ర హెచ్ఐవి ఒంబుడ్స్‌మన్‌కి ఫిర్యాదు చేయవచ్చు.

హెచ్ఐవి/ఎయిడ్స్ చట్టం, 2017 ప్రకారం:

- 100 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థ తప్పనిసరిగా గ్రీవెన్స్ అధికారిని నియమించాలి.
- 20 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న ప్రతి ఆరోగ్య సంస్థ తప్పనిసరిగా గ్రీవెన్స్ అధికారిని కూడా నియమించాలి.

AIDS Helpline 1097

మీకు హెచ్ఐవి సోకిందన్న కారణంతో ఎవరైనా మీ పట్ల వివక్ష చూపితే, రాష్ట్ర ఒంబుడ్స్‌మన్‌కి ఫిర్యాదు చేయండి. మరింత సమాచారం కోసం నేషనల్ ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయండి.

#AbnahChalega!

NACO
National AIDS Control Organisation
India's response to HIV & Sexually Transmitted Infections
Ministry of Health & Family Welfare, Government of India
www.naco.gov.in

# హెచ్ఐవీ స్థితి ఆధారంగా ఇకపై వివక్ష చెల్లదు!

#AbnahChalega!

## హెచ్ఐవి సోకిన లేదా ప్రభావితమైన వ్యక్తి ఎదుర్కొంటున్న రోజువారి వివక్ష: –



బహిరంగ ప్రదేశాల్లో వారిని ఆటపట్టించడం లేదా నవ్వడం



ఆఫీసు లేదా ఇతర పని ప్రదేశాలలో ఉద్యోగాలు మరియు పదోన్నతులు నిరాకరించడం మరియు వారికి తక్కువ జీతాలు అందించడం



పాఠశాలలు, కళాశాలల్లో వారికి ప్రత్యేకంగా కూర్చోవడానికి ఏర్పాట్లు చేసి వారితో మాట్లాడడం మానేయడం




ఆసుపత్రిలో చికిత్సను నిరాకరించడం

# హెచ్ఐవి/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టం, 2017 ప్రకారం:

హెచ్ఐవితో నివసిస్తున్న వ్యక్తి పట్ల వివక్ష:-



ఇల్లు, మార్కెట్, సమావేశాలు, సామాజిక సంఘాలు




పాఠశాల, కళాశాల




ఆరోగ్య సంరక్షణ కేంద్రం




కార్యాలయం, మొదలైనవి

**నిషేధించబడింది**

హెచ్ఐవి/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టం 2017 సెక్షన్ 4 ప్రకారం, హెచ్ఐవి సోకిన లేదా బాధిత వ్యక్తి పట్ల ద్వేషంతో వ్యవహరించినా లేదా వారిని శారీరక హింసకు గురిచేసినా లేదా అలాంటి చర్యలను ప్రచారం చేసినా మీకు జరిమానా విధించబడుతుంది.

# హెచ్ఐవి/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టం, 2017 ఏం చెబుతోంది?

హెచ్ఐవి/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ)

హెచ్ఐవి/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టంలోని సెక్షన్ 37 ప్రకారం, హెచ్ఐవి సోకిన లేదా ప్రభావితమైన వ్యక్తి పట్ల వివక్ష చూపడం లేదా తప్పుగా ప్రవర్తించడం చట్టరీత్యా నేరం మరియు వ్యక్తికి కనీసం మూడు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలుశిక్ష విధించబడుతుంది. దీంతోపాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించవచ్చు లేదా రెండు శిక్షలు విధించవచ్చు.